# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 10 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 41 పేజీలు 08 వెల : 6/-


## 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

### ఎన్డీఏ అభ్యర్థికి 452 ఓట్లు, ఇండీ కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



**న్యూఢిల్లీ :** దేశ 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఎన్డీఏ అభ్యర్థి అయిన ఆయనకు 452 ఓట్లు రాగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన పోలింగ్ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభానేత జేపీ నడ్డా, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ నేత సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ శరద్‌పవర్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె. రాధాకృష్ణన్, అమ్రారామ్, ఎస్.వెంకటేషన్, కేంద్ర మంత్రులతో సహా వివిధ పార్టీలకు చెందిన 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఉపరాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోడీ ఫలితాలను వెల్లడించారు. మొత్తం 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 98.2 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు. అందులో 752 ఓట్లు చెల్లుబాటు కాగా, 15 ఓట్లు చెల్లనివిగా పీసీ మోడీ తెలిపారు. ఎంపీ ఓటు వేయడానికి నిరాకరించడంతో ఒక పోస్టల్ బ్యాలెట్ రద్దు చేసినట్టు పేర్కొన్నారు. రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు 452 రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయని తెలిపారు. దేశ ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేస్తామని పీసీ మోడీ తెలిపారు.

రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు : దేశ 17వ ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన సీపీ రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సంప్రదాయాలను రాధాకృష్ణన్ కాపాడతారని, ప్రతిపక్షాలకు సరైన సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నానని ఖర్గే అన్నారు.

#### సీపీ రాధాకృష్ణన్ జీవిత నేపథ్యం

సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుప్పూర్‌లో 1957 అక్టోబర్ 20న జన్మించారు. 1974లో జనసంఘ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడయ్యారు. గతంలో రెండు సార్లు (1998, 1999) కోయంబత్తూరు ఎంపీగా ఆయన ఎన్నికయ్యారు. ఆ తరువాత 2004, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆయన 2004 నుంచి 2007 వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. 2023 ఫిబ్రవరి 12న జారండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్ 2024 మార్చి 18న రాజీనామా చేయడం తో తెలంగాణ గవర్నర్ (అదనపు బాధ్యతలు)గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్‌కు బాధ్యతలు అప్పగిస్తూ 2024 మార్చి 19న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తెలంగాణ గవర్నర్‌గా 2024 జులై 31 వరకు, పుదుచ్చేరి గవర్నర్‌గా 2024 ఆగస్టు 6 వరకు పని చేశారు. 2024 జులై 27న మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయిర్ బోర్డు చైర్మెన్‌గా పని చేశారు.

## విద్యాభివృద్ధికి సహకరించండి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ: తెలంగాణ విద్యారంగంలో సమూల మార్పులు తేవడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. విద్యా సంస్కరణల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ఈ వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించి ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం నార్త్ బ్లాక్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. దాదాపు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఎఫ్ఆర్‌బీఎం పరిమితి పెంపు, గత ప్రభుత్వం తెచ్చిన అధిక వడ్డీ అప్పుల రీస్ట్రక్చరింగ్, ఇతర ఆర్థిక అంశాలపై చర్చించారు.

రూ.30 వేల కోట్లతో విద్యా ప్రణాళిక : రాష్ట్రంలో 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మించనున్నట్టు సీఎం వెల్లడించారు. ఒక్కో స్కూల్‌లో 2,560 మంది విద్యార్థులకు వసతులు కల్పిస్తామని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని వివరించారు. ఆధునిక ల్యాబ్‌లు, స్టేడియాలతో కలిపి ఈ పాఠశాలల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, జూనియర్, డిగ్రీ, టెక్నికల్ కళాశాలల అభివృద్ధికి మరో రూ.9 వేల కోట్లు వెచ్చిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తెచ్చిన అప్పుల భారం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని సీఎం తెలిపారు.

## మంటల్లో నేపాల్

**ఖాట్మండూ:** హిమాలయ రాజ్యం నేపాల్‌లో వరుసగా రెండో రోజూ హింసా త్మక ఆందోళనలు చెలరేగాయి. 20మందికిపైగా పోలీసు కాల్పుల్లో చనిపో వడం, మరికొంత మంది గాయాలపాలు కావడంతో నిరసనకారులు మంగళ వారంనాడు మరింత రెచ్చిపోయారు. నేపాల్ పార్లమెంట్ భవనం, పార్టీ కా ర్యాలయాలతో పాటు రాజకీయ నాయకుల నివాసాలు, వారి బంధువులపై దాడులకు తెగబడ్డారు. ఇళ్లకు, కార్యాలయాలకు నిప్పుపెట్టారు. ఆందోళన కారుల ఆగ్రహాన్ని తట్టుకోలేక నేపాల్ అధ్యక్షుడు రాంచంద్ర పౌడ్యాల్, ప్ర ధానమంత్రి కెపి శర్మ ఓలీ రాజీనామా ఒకరి తర్వాత ఒకరు గంటల వ్య వధిలో పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు, పార్లమెంటును ధ్వంసం చేశారు. దీంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధాన్ని ఎత్తివేసినా యువత వెనక్కి తగ్గలేదు. దానికి తోడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు.

## రీజినల్ రింగు రోడ్డుకు అనుమతులిప్పించండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ :** రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తయినందని, పనుల ప్రారంభించేందుకు ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం నాడిక్కడ కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనుగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కోరారు. రావిర్యాల–ఆమన్‌గల్–మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మన్ననూర్–శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కోరారు. హైదరాబాద్–మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని జాతీయ రహదారిగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ దేశ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని కోరారు.

## రీవాల్యుయేషన్.. కుదరకపోతే మళ్లీ పరీక్ష




గ్రూప్ 1 పరీక్షలపై హైకోర్టు మంగళవారం సంచలన తీర్పు చెప్పింది. ఇప్పటికే నిర్వహించిన ఈ పరీక్షా ప్ర శ్నా పత్రాలను పునః మూల్యాంకనం చేయాల ని అది సాధ్యం కానిపక్షంలో పరీక్షలను తిరిగి నిర్వహించాలని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఇందుకు గాను ఎనిమిది నెలల గడువును కూడా ధర్మాసనం ఇచ్చింది. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, తమ ప్రశ్నా పత్రాలను అర్హత లేని వారితో మూల్యాంకనం చే యించారని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై పలు మార్లు విచారించిన హైకోర్టు ధర్మాసనం ఎట్టకేలకు తుది తీర్పును వెలువరించింది. జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను రద్దు చేయాలని ఆదేశించింది. సంజయ్ వర్సెస్ యూపిఎస్‌సి కే సులో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి పునఃమూల్యాకనం జరపాలని టి జిపిఎస్‌సిని ఆదేశించింది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 18 మంది అభ్యర్థులు ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదీన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు రెండు రోజుల పాటు విచారణ చేపట్టారు. మెయిన్స్ పరీక్ష కేంద్రాల కేటాయింపులో నిబంధనలు పాటించలేదని, జవాబు పత్రాల మూల్యాంకనలంలోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. ఒకే కేంద్రంలో ఒక అభ్యర్థి వెనక కూర్చొని పరీక్ష రాసిన మరో అభ్యర్థికి ఒకే విధంగా మార్కులు వచ్చాయని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. 18 రకాల సబ్జెకులు ఉంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే పేపర్లను దిద్దించారని, మూడూ బాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని పిటిషనర్లు తెలిపారు. ఒకే మాధ్యమంలో నిపుణులు అయిన వారితో ఇంగ్లీషు, తెలుగు మీడియం పేపర్లు మూల్యాంకనం చేయించారని, దీంతో మూల్యాంకనంలో నాణ్యత లోపించిందని తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వాదనను టిసిపిఎస్‌సి తరపు న్యాయవాదులు ఖండించారు. ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఎక్కువ మందికి అధిక మార్కులు వచ్చాయన్నారు. అభ్యర్థులు

## ఫార్ములా ఈకార్‌రేసు నిందితులపై త్వరలో ఛార్జిషీట్

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**



ఫార్ములా ఈ కారు రేసు కేసులో కీలక పరిణామం చోటు చే సుకుంది. ప్రభుత్వానికి ఎసిబి అధికారులు నివేదిక సమర్పించారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణ యం తీసుకుంటుందన్న దానిపై ఉత్కంఠ రేపుతుంది. ఫార్ములా ఈ కారు రేసుకు సంబంధిం చి ఎసిబి సుదీర్ఘకాలం విచారించింది. బిఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను రెండు సార్లు విచారణ చేసింది. ఈ కేసులో విషయాలను గు రించి ఆరా తీసింది. సిఎం ఢిల్లీలో ఉండటంతో బుధవారం ఆయన వచ్చిన తర్వాత దీనిపై మం త్రివర్గ సభ్యులతో కూర్చుని మాట్లాడతారని తెలిసింది. దాదాపు తొమ్మిది నెలల పాటు విచారించిన ఎసిబి అధికారులు దీనిపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ కేసులో కెటిఆర్, ఐ ఎఎస్ అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓలను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపో ర్టు ఇచ్చింది. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ము లా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని, దాదాపు రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఎసిబి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఎ2గా సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్, ఎ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి విదితమే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్లు ఇడి పేర్కొంది. ఈ కేసులో కెటిఆర్‌ను రెండు సార్లు, ఐఎఎస్ అర్వింద్ కుమార్‌ను మూడు సార్లు ఎసిబి విచారిం చింది. కెటిఆర్, అర్వింద్ కుమార్ స్టేట్ మెంట్లను ఎసిబి రికార్డ్ చేసింది. ఈ కేసులో క్విడ్ ప్రోక్ జరిగినట్లు తేల్చింది. ఈ కార్ రేసింగ్‌కు స్పాన్సర్ షిప్ చేసిన సంస్థల నుంచి బిఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వచ్చాయని ఈ విధంగా క్విడ్ ప్రోకో జరిగి నట్టు ఎసిబి నిర్ధారించింది.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 10-09-2025



## ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్) లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్స్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్స్ చైర్మన్ ఆంజనేయులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాధితో బాధపడుతున్న వారికీ మా వంతు భాగస్వామిగా కిట్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఇంకా వీలైతే భవిష్యత్తులో ఈ సంఖ్య పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు,డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం,జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, లక్ష్మణ్, డీ పీ పీ ఎం నరేష్, విజయమాల, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నవీన్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన సీపీ...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలం, జాన్కంపేట్ గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. సీపీకి ఆలయ విశిష్టత,చరిత్ర గురించి పూజారులు వివరించారు. జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయం పురాతనమైనదని,ఈ ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని వారు తెలిపారు. పూజల అనంతరం, ఆలయ సిబ్బంది సీపీ సాయిచైతన్యను ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ్యతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లి దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

దేవి నవరాత్రి 30వ వార్షికోత్సవ ఉత్సవ కమిటీ సోమవారం రాత్రి ఎడపల్లి మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ మందిర్ వద్ద ఏకగ్రీవంగా ఎఎన్నుకొన్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా దుద్దెడా అనిరుద్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తడగం నవీన్ రెడ్డి మచ్చుకుర్ మోహన్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల శ్రీకాంత్ గౌడ్,బర్దిపూర్ రాకేష్, సంస్కృతిక కార్యదర్శిలుగా పండరినాథ్ వైద్య, బర్దిపూర్ విట్టల్, ద్యాకం శ్రీకాంత్,ముఖ్య సలహా దారులుగా సాంబావ జోషి, న్యావనంది రాజ్ కుమార్, మల్లెపూల శ్రీనివాస్, చిట్టెపు హన్మాండ్లు పటేల్, బొబ్బిలి శ్రీనివాస్ లను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఏమి సాధించారని బీసీల విజయోత్సవ సభ

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బీసీల కొరకు కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందని సెప్టెంబర్ 15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి, స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి, ఇన్ని రోజులు కాలయాపన చేస్తూ, కోర్టుల్లో నిలబడని జీఓ లు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని కానీ బీసీ లను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా, అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా, రాష్ట్రంలో హడావుడి చేసి, జీఓ ల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమని తెలిపారు. బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం కానీ చర్యలు తీసుకుంటూ, బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్,ఎదునూరి రమేష్, మంచర్ల సదానందం, ఆకుతోట పద్మదేవి, బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్మల సుదర్శన్, కొండు రాజు, చెవుల సురేష్, బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్య లు పాల్గొన్నారు.

# ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలు చేద్దాం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




ఉచిత విద్యా వైద్యం కై పోరాటాలు చేయవలిసిన సమయం ఆసన్న మైనదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. బోధన్ పట్టణంలోని పిఆర్ టియూ భవన్ లో మంగళ వారం అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం కొనసాగించాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏ ఐ ఎఫ్ డి ఎస్ - ఎ ఐ ఎఫ్ డి వై జిల్లా కన్వీనర్ మహమ్మద్ మోసిన్, మల్యాల అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.ఐ.ఎఫ్. డి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఎఐఫ్ డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని అన్నారు. వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని అన్నారు.ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాయని అన్నారు. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారన్నారు. బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు వ్యవస్థలను నిర్వీర్యం చేసారని అన్నారు. ఇందువల్ల కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు రాములు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమఖ్య బోధన్ డివిజన్ కార్యదర్శి తోట సంగీత,ఏఐ ఎఫ్ డి ఏస్ డివిజన్ నాయకులు నాగేంద్ర, శశాంక్, దుర్గ, శివ, నిఖిల్ హాజరై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలి

### సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుంది

### నాణ్యమైన విద్యా ప్రమాణాలతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు : జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. గురుపూజోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అయితే, గతేడాది సాధించిన ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు నమోదు చేసేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వార్షిక పరీక్షలకు కనీసం ఆరు మాసాల ముందు నుంచే నిర్దిష్ట ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ బడులలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, క్రీడా మైదానాలు, సరిపడా తరగతి గదులు, ఆహ్లాదకర వాతావరణం, అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకనూ అవసరమైన బడులలో వసతుల మెరుగు కోసం ప్రభుత్వం జిల్లాకు రూ.42 కోట్ల నిధులను కేటాయించిందని, సదుపాయాల కల్పన కోసం వీటిని వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులపై, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ట్రిపుల్ ఐ.టీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు పొందేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, సన్మాన గ్రహీతలు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వండి

### సబ్ రిజిస్టార్ నిర్వాకాన్ని ప్రశ్నించిన బాధితులు

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




మా సొంత భూమి ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తారని, మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని సబ్ రిజిస్టార్ కార్యాలయ నిర్వాకాన్ని బోధన్ కు చెందిన బాధితులు ప్రశ్నించారు. సర్వే నంబర్ 271/అ లో గల 22 గుంటల భూమి మా తాత, తండ్రి స్వాఆర్జితమని, అలాంటి మా భూమిని మాకు తెలియకుండా సి. హెచ్. శంకర్ గౌడ్ అనే వ్యక్తికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడని, శంకర్ గౌడ్ ఈ భూమిని తన కుమారుడైన లోకేష్ గౌడ్ పేరుమీద గిఫ్ట్ డిడి చేయించాడని, మా స్వంత భూమిని సదరు వ్యక్తులకు ఎలా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడని బాధితులు శ్రీధర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ లు ఆవేదనతో తమ గోడును మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వెళ్లిబుచ్చారు. వివరాలలోకి వెళితే శ్రీధర్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ ల తండ్రి అయిన రామా గౌడ్ 271 /అ సర్వే నంబర్ లో 22 గుంటల భూమి తమ తాత హనుమాన్ గౌడ్ ద్వారా వారసత్వముగా వచ్చిందని, ఈ భూమిని శంకర్ గౌడ్ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, ఇదేమిటని ప్రశ్నిస్తే మీ 22 గుంటల భూమి బోధన్ ఆర్టీసీ భూమిలో కలిసిపోయిందని, వెళ్లి ఆర్టీసీ వాళ్లను అడగాలని చెబుతున్నాడని అన్నారు. కానీ ఆర్టీసీ ప్రహరీ గోడ అవతలి భాగంలో ఈ భూమి ఉందని మాకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్, సదరు శంకర్ గౌడ్ లోకేష్ గౌడ్ లపై చర్యలు తీసుకుని మాభూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని తాసిల్దార్ కు వినతి పత్రం సైతం అందజేశామని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
10-09-2025


# ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీ.జీ.వో పాత్ర కీలకం

## ఇంక్రిమెంట్ సమస్య త్వరలోనే పరిష్కారం

### జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ.జీ.వో) కీలక పాత్ర పోషిస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అన్నారు. మంగళవారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన టీ.జీ.వో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డి.ఏ, పి.ఆర్.సి, పెన్షన్, హెల్త్ కార్డులు, పదోన్నతులు, బదిలీలు తదితర అంశాలపై సంఘం ఎల్లప్పుడూ పోరాడుతోందని గుర్తు చేశారు. ఇటీవల కొందరు ఉద్యోగులకు ఇంక్రిమెంట్ విషయంలో తలెత్తిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంఘం కార్యదర్శి సంగం అమృత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత వల్లే హక్కులు సాధ్యమవుతాయని, అందుకోసం సభ్యత్వం అత్యవసరమని తెలిపారు.




ఈ సందర్భంగా టి.జి.ఓ అర్బన్ ప్రెసిడెంట్ డాక్టర్ దండు స్వామి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, కోశాధికారి దేవి సింగ్‌తో పాటు పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులుగా మురళి ఎన్నిక ..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం బోధన్ పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి అనిల్ రెడ్డి, సహాయ కార్యదర్శులు గా శ్రీకాంత్, భాస్కర్, శ్యామ్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం 19,20,21 తేదీలలో హైదరాబాద్ నగరంలో నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాస్ చేతుల మీదుగా చేపట్టారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ లో రాణించిన నారాయణ విద్యార్థులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఆర్మూర్ లోని నారాయణ స్కూల్ విద్యార్థులు అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో భాగంగా జాతీయస్థాయి ఎస్జీఎఫ్ సాఫ్ట్బాల్ టోర్నమెంట్ లో రాణించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. స్కూల్ గేమ్స్ జాతీయ, రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన నారాయణ హై స్కూల్ ఆర్మూర్ విద్యార్థులలో మర్కంటి నిఖిల్ చంద్ర, మర్కంటి నిహాల్ చంద్ర, దేశెట్టి రిషి ఆత్రేయ ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ కుమారి మాట్లాడుతు పిల్లలకు చదువుతో పాటూ క్రీడలు కూడా చాల ముఖ్యమని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం. శివాజీ పాటిల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మైలారం మీనా, మోహన్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఏరియాలోని ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ హాజరై, ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు కాళోజీగా కాళన్న గా ఆయన ప్రజలకు సుపరిచితులని తెలిపారు. తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతి ధ్వని గా ఆయన కొనియాడబడ్డారని గుర్తు చేశారు. కాళోజి రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారమని, కవిత రాసిన ప్రజా కవి అని, హక్కులడిగిన ప్రజల మనిషి అని, ఉద్యమం నడిపిన ప్రజావాది అని, తెలంగాణ జీవిత చలనశీలిగా కీర్తించబడ్డారని తెలిపారు. తన జీవితాన్ని తెలంగాణకే ఇచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ అని కొనియాడారు. నైజాం నిరశకత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలంతో పోరు సాగించిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు అని తెలిపారు. ఆయనను 1992లో దేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్ తో గౌరవించుకోవడం జరిగిందన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ ఇంగ్లీష్ భాషలో రచయితగా ఆయన ప్రఖ్యాతిగాంచారని తెలిపారు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో ఆయన దిట్ట అని కొనియాడారు. నా గొడవ పేరిట సమకాలిక సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ, పాలకులపై అక్షరాలు సంధించి, ప్రజాకవిగా కీర్తి గడించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన ఆగ్రహాన్ని ఆయన గేయాల్లో కనబడతాయన్నారు. ఏరియాలో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ



ఏరియా కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీఎంఓఏఐ నాయకుడు రవి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, జిఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో జిల్లాకు 17 మెడల్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలో నిజామాబాద్ జిల్లాకు చెందిన యోగా సాధకులు వివిధ వయోపరిమితులలో 17 మెడల్స్ సాధించారు. ఇటీవల నిర్మల్ లో జరిగిన 6వ రాష్ట్రస్థాయి యోగాసనం పోటీలలో 2 గోల్డ్ మెడల్స్, 7 సిల్వర్ మెడల్స్, 8 బ్రాంజ్ మెడల్ తోస్ మొత్తం 17 మెడల్స్ జిల్లా ఖాతాలో నమోదు చేసుకొని సత్తా చాటారు.అయితే రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన యోగ సాధకుల జిల్లా సంఘం బాధ్యులు వెల్లడించారు.

## మెడల్ విన్నర్స్ వీరే

మెడల్స్ సాధించిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏ. విశాల్ (గోల్డ్ అండ్ బ్రాంజ్ మెడల్), ఎన్. తేజస్ (గోల్డ్ మెడల్), తనయ నాలే (2 సిల్వర్, 1 బ్రాంజ్ మెడల్), తన్వి నాలె (సిల్వర్ బ్రాంజ్ మెడల్), ఎం. శ్రద్ధ (బ్రాంజ్ మెడల్),కే. సృజన్ కుమార్ (సిల్వర్ బ్రాంజ్ మెడల్), ఎం. అనుష్మత్ (సిల్వర్ మెడల్), డి. శివలింగ, డి. వెంకటేష్ (బ్రాంజ్ మెడల్), పి. ఆసిత (సిల్వర్ బ్రాంజ్ మెడల్), పి. హాసిని (సిల్వర్ మెడల్), ఏ గీతిక (సిల్వర్ మెడల్), జి. లక్ష్యస్వి (బ్రాంజ్ మెడల్) మెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి విజేతలను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనమ్ కృపకర్, కార్యనిర్వాక కార్యదర్శి జి. రామ్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు యోగ రామచందర్, అధ్యక్షుడు ఏక్కొండ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి టి. బాల శేఖర్, కార్యనిర్వాహ కార్యదర్శి జి. సంగీత, ఎం. భూమా గౌడ్, ఎం. రఘువీర్, టీ. జ్యోతి, ఉమారాణి, క్రీడాకారులను అభినందించారు.

# ఇందిర సౌర గిరి జలవికాసం పథకం కింద లబ్ధిదారులను గుర్తించాలి




## జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అర్హులైన గిరిజన పోడు పట్టాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ద్వారా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన గిరి జల వికాసం పథకం అమలుపై జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని 15 మండలాలలో పోడు భూములలో పంటలు సాగు చేసుకుంటున్న 5009 మందికి 10,172 ఎకరాలకు సంబంధించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన పోడు భూములలో సాగు నీటి వసతి కల్పన కోసం సౌర గిరి జల వికాసం పథకం కింద దశల వారీగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలి దశ లబ్దిదారుల ఎంపిక కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర గిరి జల వికాసం పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం పక్కాగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. భవన నిర్మాణ కార్మికుల వేతనాలు పెంచడం, వారి హక్కుల కోసం పోరాడడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యాలని ఆ కమిటీ కార్యదర్శి జంగం గంగాధర్ పేర్కొన్నారు.మంగళవారం ఎడపల్లిలోని ప్రైమరీ స్కూల్ వద్ద నిర్వహించిన ఈ సమావేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంగం గంగాధర్ మాట్లాడుతూ... ప్రస్తుతం కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. పురుషులకు రోజుకు రూ. 500 నుండి రూ. 800 వరకు, మహిళలకు రూ. 300 నుండి రూ. 500వరకు మాత్రమే కూలీ ఇస్తున్నారని, ఇది సరికాదని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని, పురుషులకు రోజుకు రూ. 1,200, మహిళలకు రూ. 600 చెల్లించాలని గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షురాలుగా పద్మ,అధ్యక్షుడుగా రహీం ఉపాధ్యక్షులుగా మహేష్, మల్లేష్, సాయిలు కార్యదర్శిగా జంగం గంగాధర్ సహాయ కార్యదర్శులు గా రవి, గణేష్, ఎన్. నరేష్ లను ఎన్నుకొన్నారు. కొత్తగా ఎన్నికైన ఈ కమిటీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం, వేతనాల పెంపు కోసం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.

# ప్రజల్లో గౌరవం పెరిగే విధంగా విధులు నిర్వహించాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ ,క్రైమ్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. సైబర్ క్రైమ్స్ గురించి పాఠశాలలు , కళాశాలలో, సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో రాక పోకలపై నిఘా పెంచాలని అదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్,సీఐ విజయ్ బాబు,ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి,రమ ఉన్నారు.

# జాన్కంపేట్ పీటీసీలో ఫైరింగ్ ట్రైనింగ్..

## అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి....




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో నేడు ఫైరింగ్ శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ పిటీసీ పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేశారు. ఈ శిక్షణ ఉదయం 6గంటల నుండి 10 గంటల వరకు జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో,గ్రామస్థులు ముఖ్యంగా పశువుల కాపర్లు, రైతులు ఆ సమయంలో పిటీసీ వైపు వెళ్లవద్దని ఆమె హెచ్చరించారు. ఫైరింగ్ శిక్షణ వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శిక్షణ జరుగుతున్న సమయంలో ప్రజల సహకారం ఎంతైనా అవసరమని ఎస్సై ముత్యాల రమ కోరారు.ఈ సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయాలని ఆమె కోరారు.

# విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని అబ్దుల్ ఖాదర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని రెంజల్ బేస్ లో గల నిజామీయా పాఠశాలలో మంగళవారం 8,9,10 వ తరగతి విద్యార్థులకు ఖురాన్, బురా[illegible], అట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సయ్యద్ కాజా నాజినుద్దీన్ సుల్తాన్ ఖాద్రి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త అడుగుజాడలో నడవాలని విద్యార్థులకు సూచించారు. అబ్దుల్ ఖాదర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సనా పటేల్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ఖురాన్. బుర్కా,అట్టలను పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నిజామియా పాఠశాల కరస్పాండెంట్ ఎండి మాజీద్ ఉద్దీన్, అతిక్ హైమద్,విద్యార్థులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం"

**గురుపూజోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు**

**పాల్గొన్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్**

**జిల్లా స్థాయిలో 40 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యుడు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.., ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ.22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ-స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల ప్రాతిపదికన కాకుండా దేశానికి భావిభారత పౌరులను అందించే సంకల్పంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు.

**ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించింది... అదనపు కలెక్టర్ అంకిత్**

అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.., సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని,అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు. విద్యా రంగంతోనే సమాజ ప్రగతి, అన్ని రంగాల అభివృద్ధి ఆధార పడి ఉంటాయని అన్నారు.దీనిని గుర్తిస్తూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, అధునాతన శాస్త్ర, సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలని అన్నారు.కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. సీతయ్య,నాగజ్యోతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే**

ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు టి. హరిచరణ్, టి. సురేష్ కుమార్, డి. రవీందర్, సి. హెచ్. రాంప్రసాద్, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు జి. రాజశేఖర్, ఎస్. మల్లేష్, బి. శ్రీనివాస్ రాజు, ఓ. శ్రీనివాస్, ఎం. ప్రశాంత్ కుమార్, ఎన్. శ్రీనివాస్, పి. గణేష్, హెచ్. స్రవంతి, సయ్యద్ అబ్దుల్ నయీం, పి. గంగాధర్, ఎం. సుజాత, ఏ. లక్ష్మీనారాయణ, టి. సాయిలు, ఏ. స్వప్న, ఎస్జీటీలు, పీ.ఈ.టీలు బి. శివకుమార్, పెద్ది రమణ, షేక్ అబ్దుల్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నంబి శ్రీనివాస్, ఎన్. విజయలక్ష్మి, ఏ. రాజు, వి. సునీత, టి. వెంకటేశ్వర్లు, వై. శ్రుతిమ, అల్లాఫుద్దీన్ పర్వేజ్, డి. నరేంద్రశేఖర్, స్పెషల్ అవార్డ్స్ విభాగంలో సి. హెచ్. శంకర్, టి. సాయన్న, ఎం. డీ. హాఫీజుద్దీన్, ఆదిల్ అహ్మద్, నెల్ల శ్రీనివాస్, జి. కిషన్, ఎస్. శ్రీనివాస్, డీ. సునీత, కె. సుజాత, ఏ. రమేశ్ తోపాటు గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న బోర్గాం (పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.

## నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పని తీరుపై కలెక్టర్ సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పని తీరుపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై పన్ను వసూళ్లలో ప్రగతి, న్యూ అసెస్ మెంట్, మ్యుటేషన్ దరఖాస్తుల ఫైళ్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘ కాలం నుంచి పలు మ్యుటేషన్ ఫైళ్లు పెండింగ్ లో ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటి విషయమై సంబంధిత జోన్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ప్రశ్నించారు. సత్వరమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, తద్వారా నగర పాలక సంస్థకు ఆదాయం కూడా సమకూరుతుందని కలెక్టర్ సూచించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్ధీకరణ, ఎల్.ఆర్.ఎస్, ఇంజనీరింగ్ పనుల పురోగతి తదితర అంశాలకు సంబంధించిన పనితీరును సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## పిపిఆర్ టీకాల కార్యక్రమంపై ఆకస్మిక తనిఖీ

**జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మదన్‌పల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నిర్వహిస్తున్న పిపిఆర్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశువర్ధకశాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపిఆర్ వ్యాధి సోకిన గొర్రెలు, మేకలు అధిక జ్వరంతో బాధపడతాయని, ముక్కు నుంచి రసప్రవాహం, కళ్ల ఎర్రబారడం, నోటి చిగుళ్లపై పొక్కులు కనిపించడం ప్రధాన లక్షణాలని వివరించారు. ఇలాంటి జంతువులను మంద నుండి వేరుచేసి, పశువైద్యుల సూచన మేరకు చికిత్స అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్ కిరణ్ దేశ్‌పాండే, డాక్టర్ ఉమామాసాహెర్, వియల్ఓ వినీత, జెవిఓ కల్యాణి, వి.ఎ. అమ్మద్ పాషా, ఓయస్ శ్యామల, గంగాధర్‌తో పాటు గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే యువతలో మార్పు సాధ్యం...

**పిట్ల కృష్ణ మహారాజ్ భక్త బృందం...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని పిట్ల కృష్ణ మహారాజ్ భక్త బృందం శిష్యులు పిలుపునిచ్చారు.పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినం సందర్భంగా, నిజామాబాద్ జిల్లా,ఎడపల్లి మండలంలో ఎస్సీ వసతి గృహం,వడ్డేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు భక్త బృందం సభ్యులు నోట్‌బుక్స్, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని పరి రక్షించి, హిందువులను ఏకతాటిపైకి తీసుకు రావడానికి శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహా రాజ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యువతలో ఆధ్యాత్మిక భావాలు పెంపొం దించి నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, నేటి యువతే సమాజ భవిష్యత్తుకు మార్గ దర్శకులని పేర్కొన్నారు.అంతకు ముందు, వడ్డేపల్లి గ్రామంలో ఉన్న శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల కృష్ణ మహారాజ్ శిష్య బృందం సభ్యులు గంగా ప్రసాద్, రాజు, అశోక్ గౌడ్, రాజ్ కుమార్,యాదగిరి, భూమయ్య, పురుషోత్తం, దేవి సేటు, మంజుల, గంగాధర్, శ్రీనివాస్,ఈశ్వర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు సబ్ జూనియర్ బాస్కెట్బాల్ క్రీడాకారుల ఎంపికలు



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా బాస్కెట్బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న స్థానిక డిఎస్ఏ మైదానంలో సబ్ జూనియర్స్ బాస్కెట్బాల్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు బాస్కెట్బాల్ సంఘం అధ్యక్ష కార్య దర్శులు బీరెల్లి విజయరావు, బొబ్బిలి నరేష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు స్థానిక డిఎస్సి మినీ స్టేడియంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 1 జనవరి 2012 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 12న కే వి బి ఆర్ ఇండోర్ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపనున్నట్లు వారు తెలిపారు. మిగతా వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ నిఖిల్ నంబర్ 9160036040 కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. గతంలో ప్రకటించిన గ్రూప్ 1 మెయిన్స్ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ను రద్దు చేస్తున్నట్టు హైకోర్టు తీర్పు ఇచ్చిందని, జీవో నంబర్ 29 రద్దు చేయాలి, మెయిన్స్ సెలక్షన్స్ లో రిజర్వేషన్స్ పాటించలేదనీ, తెలుగు మీడియం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ అన్నారు. రివాల్యుయేషన్ కాకుండా గ్రూప్ 1మెయిన్స్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా టీజీపీఎస్సీ పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

## కాళోజీ నారాయణ రావు ప్రజాజీవితం ఆదర్శనీయం

**కాళోజికి నివాళులర్పించిన న్యాయవాద పరిషత్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రజల గొడవగా గళమెత్తిన కాళోజీ హైదరాబాద్ సంస్థాన విమోచన కోసం ఉద్యమం నడిపిన కాళోజీ నారాయణ రావు ప్రజాజీవితం ఆదర్శనీయమని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. కాళోజీ 111 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితలు, కథలు రచించి ప్రజా ఉదయమానికి పూనాదులు వేశారని కొనియాడారు. నిజామ్ ప్రజా వ్యతిరేక పాలనకు నాటి ఉద్యమ నాయకులతో పోరుబాట నిర్మించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన నేపథ్యంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ భాషకు, సంస్కృతికి, వనరులకు జరుగుతున్న నష్టం చూసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గళమెత్తిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, వసంత్ రావు, నారాయణ దాస్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్ లాల్ బీడీ యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి

హిమ్మత్ లాల్, మణిలాల్ టొబాకో పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిచ్ పల్లి మండల కేంద్రంలోని బీడీ కంపెనీ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న మాట్లాడుతూ హిమ్మత్ లాల్ బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికులపై వివక్ష చూపుతుందన్నారు. కార్మికులకు సరిపడా పని దినాలను, నాణ్యమైన తునికాకు, ధారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల కూలీ చెల్లింపులు జరగడం లేదన్నారు. వెంటనే పనిదినాలు పెంచాలని, అవసరమైనంత నాణ్యమైన తునికాకు, అందివ్వాలని, మూడు నెలల కూలీబకాయిలు ఇప్పించాలని, కార్మికులకు లాగ్ బుక్స్, వేజ్ స్లిప్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంపెనీ మేనేజర్ నాయకులతో చర్చలు జరిపి తక్షణమే పనిదినాలను పెంచుతామని, రెండు నెలల బకాయిలు వెంటనే ఇస్తామని, మిగతా డిమాండ్లు యాజమాన్యంతో చర్చించి, నెలరోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి డి. కిషన్, జిల్లా నాయకులు పి. సాయిరెడ్డి, నాయకులు సాయిబాబా, లక్ష్మి, సుజాత, గంగామణి, అనసూయ, జమున, శ్యామల రాధిక, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## కొదుమూరులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధి లోని కొదుమూరు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి మాట్లాడుతూ పత్తి పై దిగుమతి సుంకం 11% అలాగే కొనసాగించాలని లేనియెడల మన రాష్ట్రంలో పండినటువంటి పత్తి పంట గిట్టుబాటు ధర లభించదని, అధిక వర్షాలతో పత్తి దెబ్బతిన్నదని పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని, బయట దేశాల నుంచి పత్తిని దిగుమతి చేసుకోవద్దని ఇక్కడ పండిన పంటకే గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియాను రైతులకు సకాలంలో అందించాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని నెలరోజులుగా రామగుండం ఎరువుల కర్మాగారం యూరియా ఉత్పత్తి ఆగిపోయిన ఎడల తిరిగి నడిపించాలని కేంద్ర ప్రభుత్వం తత్సారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేస్తూ కుంటి సాకులు చెబుతుంది అని తక్షణమే సాగుకు సరిపోయే యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు,మాజీ సర్పంచ్ నక్కనబోయిన కృష్ణ,మాజీ ఎంపీటీసీ నారపోగు నాగార్జున, మాజీ గ్రామ శాఖకార్యదర్శులు చల్లగొండ వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కొండలరావు మాజీఉప సర్పంచ్ లు కోటగిరి ప్రభూషణాచారి, అనుభూతి వీరబాబు ,మాజీ దేవాలయ చైర్మన్ మాజీ బోయిన రవికుమార్, ఆలయ కమిటీ మెంబర్అనుబోతు భాస్కర్,రైతు సంఘం నాయకులు సారిక వెంకటేశ్వర్లు, నారుబోగు శ్రీను, కూచిపూడి వెంకటేశ్వర్లు చలగొండ్ల సాయి, కూచిపూడిసందీప్, సారిక లింగయ్య, ఎస్.కె జానీమియా, ప్రవీణ్,రాగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
10-09-2025
6

# బిఆర్ఎస్ అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమం




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమంలో భాగంగా పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో బిఆర్ఎస్ శ్రేణులు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల నుండి సమస్యలను, ఫిర్యాదులను సేకరించారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ నాయకుడు, వార్డ్ ఇంచార్జ్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ, అప్పుడే మంచిగా ఉండే, మా గ్రామం నుంచి పోరాటం అంటూ బీఆర్ఎస్ పార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడం జరుగుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి సంపాదించుకున్న అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం ఇవన్నీ తిరిగి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి నుంచి, ప్రతి గ్రామం నుంచి ముందుకు వచ్చే గొంతుల సమావేశం ఇది అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంతో అప్పుడే మంచిగా ఉండే అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, 24 గంటల కరెంటు, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, ఆసరా పెన్షన్ వంటి నాటి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 6 గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వివరించడంతోపాటు ఎన్నికల సమయంలో వారు ఇచ్చి మరచిన హామీలను సైతం ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు వీ నర్సయ్య, ఎండి కరీం పాషా, కే విజయ, చిప్పకూర్తి సరోజన, అఖిలేష్ పాండే, దామెర శేఖర్, సత్యనారాయణ, సాయి, పరకాల లక్ష్మి, హసీనా, సమ్మక్క, బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు జయంతి.. సాయి భోజనం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు వంటి మహనీయుల స్మరణలో సాయి భోజనం పెట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రాంతం, భాష, యాసల కోసం తన కవితలతో ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కాళోజి నారాయణరావుని కొనియాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు సూచించారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఆరేల్లి కుమార్, రాయిశీడం శ్యామ్ రావు లు పాల్గొన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో డిసిపి ఏ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహశీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో ఆక్రమణకు గురైన అటవీ భూమికి



సంబంధించి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు చట్ట పరంగా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలలో ఆక్రమిత వ్యక్తుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని తెలిపారు. ఈ మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సిఐ లు, లక్షెట్టిపేట తహశీల్దార్ దిలీప్ కుమార్, జన్నారం తహశీల్దార్ రాజ మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి పురుషోత్తం లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న ఎస్సి, ఎస్టి సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసుల కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో మహిళా బాధితులకు సంబంధించి అందించవలసిన పరిహారం, ఇతర బాధితులకు అందించవలసిన పరిహారం వివరాలు అందించినట్లయితే రాష్ట్ర కమిటీకి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అట్రాసిటీ బాధితులలో పిల్లలు ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములకు చెందిన వారికి గురుకులాలలో, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి ఆశ్రమ పాఠశాలలలో విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులు కుల ధృవీకరణ పత్రాల జారీలో ప్రక్రియ వేగవంతం చేసే విధంగా రాజస్వ మండల అధికారులు చర్యలు తీసుకొని వారి పరిధిలోని తహశిల్దార్లకు తగు సూచనలు చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సి, ఎస్టిల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో అట్రాసిటీ కేసులలో హత్య, అత్యాచారం సంబంధిత వాటిలో బాధితులకు ప్రాధాన్యత ఇస్తూ వారి స్థానికత ఆధారంగా కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 11న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 11వ తేదీన మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ప్రకటనలో తెలిపారు. హెటెరో కంపెనీ హైదరాబాద్ సంస్థలో హైదరాబాద్ ప్రాంతంలో 40 జూనియర్ ఆఫీసర్ (స్త్రీలు, పురుషులు), 100 జూనియర్ కెమిస్ట్, ట్రైనీ ప్రొడక్షన్ (పురుషులు), 60 జూనియర్ ఇంజనీర్, ట్రైనీ, ఇంజనీరింగ్, మెయింటెనెన్స్ (పురుషులు) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి సరైన విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9059888389, 7702284181, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్, విద్యారత సర్టిఫికెట్లు నిజప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతులతో మినీ జాబ్ మేళాకు సకాలంలో హాజరు కావాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మెగా లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి..

**బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**ఈ నెల 8వ నుంచి 13వ తేదీ వరకు లోక్అదాలత్..రాజీయే రాజ మార్గము..సీఐ నర్సింహా రాజు..**




**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
సెప్టెంబర్ 13న నిర్వహించనున్న మెగా లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 8వ నుంచి 13వ తేదీ వరకు లోక్అదాలత్ నిర్వహించబడుతుందని అన్నారు. లోక్అదాలత్ తో విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్న విషయాన్ని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ రాజీయే రాజ మార్గమన్నారు.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అను కున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్ర దించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగు తుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదిం చేందుకు న్యాయశాఖ పని చేస్తుందన్నారు. అధిక సంఖ్యలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను లోక్అదాలత్‌లో ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించు కోవాల'ని సూచించారు...

## షాపూర్ నగర్ పారిశ్రామిక వాడల్లో మత్తు పదార్థాల తనిఖీలు నిర్వహించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..**



**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి**
ఇటీవల చర్ల పల్లి లో కోట్ల విలువైనటువంటి గంజాయి మత్తు పదార్థాలను తయారు చేసినటువంటి వాగ్దేవి పరిశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా మత్తు పదార్థాలను తయారు చేయడం వెనకాల అధికారుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వెంటనే మేడ్చల్ జిల్లాలో ఉన్నటువంటి మేడ్చల్ జీడిమెట్ల, చర్లపల్లి నాచారం, బాలానగర్, పారిశ్రామిక ప్రాంతాలలో ఉన్నటువంటి పరిశ్రమలలో పరిశ్రమల అధికారులు ప్రతి రెండు నెలలకోసారి తనిఖీలు నిర్వహించి ఇలాంటివి జరగకుండా నిరోధించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ నేడు షాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద కార్మికులతో కలిసి అధికారులను పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. పరిశ్రమల అధికారులు ఘటనలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే కానీ ఆయా ఉత్పత్తి అవుతున్నది, ఎంత మంది కార్మికులు ఉంటున్నారు వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పి స్తున్నారు, వాటిపైన దృష్టి పెట్టట్లేదని అధికారులు కేవలం యజమానులకు తొత్తులుగా వివరిస్తూ కార్మికుల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఒకవేళ అధికారులు ఎలాంటి పని చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనే ప్రతి పరిశ్రమలో తిరిగి అక్కడ జరుగు తున్నటువంటి ఉత్పత్తులను స్వయంగా తెలుసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, సిపిఐ నాయకులు సుంకి రెడ్డి, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అయ్యారం, హేమారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు పాటించాల్సిన సూచనలు..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని:**
గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసిన వినియోగదారులు తప్పనిసరిగా మొబైల్ ద్వారా వచ్చిన ఓటీపీ నంబర్‌ను డెలివరీ సమయంలో డెలివరీ బాయ్‌కి చెప్పాలని రామ్ హెచ్‌పి గ్యాస్ చింతకాని శాఖ అధికారులు సూచించారు. వినియోగదారు ఇంట్లో లేని సందర్భంలో, ఆ ఓటీపీని గ్యాస్ బుక్‌లో రాసి ఉంచితే డెలివరీ బాయ్ సిలిండర్‌ను అందజేస్తారని తెలిపారు. రిజిస్టర్ చేసిన మొబైల్ నంబర్ మారినపుడు డెలివరీ బాయ్ లేదా ఆఫీసును సంప్రదించి కొత్త నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని కాళోజీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై, కాలోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే)లో నిర్వహిస్తున్న ఎయిర్టెల్ మొబైల్ నెట్వర్క్ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. టవర్ నిర్మాణ ప్రదేశంలో మంగళవారం కాలనీవాసులు టవర్ నిర్మాణాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికే కాలనీ సమీపంలో సోలార్ ప్రాజెక్టు వల్ల కాలనీవాసులు వేడికి ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాలనీకి అతి సమీపంలో సెల్ టవర్ నిర్మించడం వల్ల పిల్లలు రేడియేషన్ కు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సింగరేణి ఏరియా జిఎం దృష్టికి తీసుకువెళ్లిన ఆయన పట్టించుకోవడం లేదని, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తే, వారు తమకు సమాచారం లేదని దాట వేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కాలనీకి దూరంగా సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
10-09-2025
7

## వృత్తి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న వృత్తి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులలో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ ల అధ్యక్షతన మంగళవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సుమారు 344 మంది మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్ కోర్సులకు రాత పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిక్షణ అనంతరం స్వయం ఉపాధి మార్గాలు అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలలో ముందుంటుందని, రానున్న రోజుల సైతం అనేక కార్యక్రమాలను నూతనంగా చేపట్టడం జరుగుతుందన్నారు. మహి ళలు, యువతులు ఈ అవ కాశాలను వినియోగించుకొని, స్వయం ఉపాధి సంపాదించుకొని, కుటుంబానికి మార్గ దర్శకంగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శంకర్, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ బోర్డ్ రీజినల్ అధికారి జే అనసూయ, హైదరాబాద్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, ఏరియా సేవా సమితి ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం..

### జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తుంది..

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తుంది అని సాధారణ కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడమే కాకుండా వ్యాపారులకు, రైతులకు కూడ ఊరటనిస్తుంది అని తెలియజేశారు. ప్రజల హితాన్ని కోరే ప్రధానమంత్రి మోడీ సేవలు ఎల్లప్పుడూ పేదలకు అనుకూలంగా ఉంటుందని తెలియజేసారు. దేశంలో పేదలు అనుభవిస్తున్న ఆర్థిక బాధలను చూసి కేంద్రం భారీ స్థాయిలో జిఎస్టి తగ్గుదల చేయడం తో సామాన్యులకు భారీ స్థాయిలో మేలు జరగడంతో ఫతేనగర్ డివిజన్ బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకొని మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి, కూకట్ పల్లి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ జిఎస్టి 28 శాతం 12 శాతం స్లాబులతో ఉండడంతో ముఖ్యంగా పేద ప్రజలపై పడుతున్న అర్థిక భారం పడుతున్న విషయాన్ని గ్రహించి 5% చేయడంతో పేద ప్రజలపై భారీగా భారం తగినట్లు అయింది. దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కంచి మహేందర్ పిలుపుమేరకు భారీ స్థాయిలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బిజెపి నాయకులు రఘు యాదవ్, సతీష్ గౌడ్, బానిష్, రఘు, శివ, ఉషారాణి, మహాలక్ష్మి, అశోక్, వినీత్ యాదవ్, బత్తి రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## కన్నాల ఎర్రకుంట చెరువును పరిశీలించిన ప్రభుత్వ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో గల ఎర్రకుంట చెరువును మంగళవారం బెల్లంపల్లి మండల తహశీల్దార్, ఆర్ఐ, ఇరిగేషన్ డిఈ,ఏఈ, ఇన్స్పెక్టర్లు పరిశీలించారు. చెరువుకు గండి కొట్టడం, చెరువు భూమి ఆక్రమణకు సంబంధించి రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక, గ్రామస్తుల ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ అధికారులు నాలుగో దఫా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ, ఎర్రకుంట చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లు కలిపి చెరువు మొత్తం 14 ఎకరాలకు విస్తరించి ఉ ందని తెలిపారు. ఎఫ్టిఎల్లో గల రియల్ ఎస్టేట్ వారి పోల్స్ ను బుధవారం తొలగిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి రేపటి నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా చెరువు గండిని ఇసుక బస్తాలతో తాత్కాలికంగా పూడ్చి వేసే పనులు నిర్వహిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు. అక్రమాలను వెంటనే తొలగించాలని తహశీల్దార్ సూచించారు. రెండు రోజుల్లో పూర్తి నివేదిక జిల్లా పాలన అధికారికి, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు, ఐక్యవేదిక కన్వీనర్, తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ మణిరాం సింగ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా, ఓపిడిఆర్ జిల్లా కన్వీనర్ అంబాల మహేందర్, ఏఐకేకేఎస్ రాష్ట్ర నాయకులు గోకర్ల శంకర్ లు పాల్గొన్నారు.



## కాళోజి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజా కవి కాళోజి నారాయణరావు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా అది ఆదర్శమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రజాకవి కాళోజి 111వ జయంతి ఉత్సవాలు, తెలంగాణ తెలుగు భాష దినోత్సవాన్ని మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి సిపి అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిగా హాజరై, కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం సిపి మాట్లాడుతూ, తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి, ప్రజలను చైతన్య పరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజా కవి కాళోజీ అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ తో గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసిపి శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, సిపిఓ, సూపరింటెండెంట్ లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై డీసీ ఇస్లావత్ తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఫతే నగర్ డివిజన్ పరిధిలోని బతుకమ్మ రోడ్డు శోభన కాలనీ లో డీసీ తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటించారు. రోడ్ల పై కంపెనీ వ్యర్థాలు పడివేయడం తో ఏక్కడిచెత్త అక్కడ ఉండడంతో పరిసరాలు అన్ని చెత్తా చెదారం తో అస్తవ్యస్తం గా ఉన్నాయని, కార్పొరేటర్ డీసీ దృష్టికి తీసుకురావడం తో డీసీ సమస్యను గ్రహించి 2,3,రోజుల్లో రోడ్లు శుభ్రంగా ఉ ండాలని డీసీ ఎస్ ఏఫ్ ఏ లను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్తీక్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉతాడి రాములు, శశి, సలావుద్దీన్, కుక్కల రాము, బాగయ్య, శేఖర్, శ్రీను, సురేందర్, తదితరులు పాల్గొనార..

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి పుట్టినరోజు వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదిన శు భసందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ రాజ్యలక్ష్మి ని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, 121 డివిజన్ ప్రెసిడెంట్ జ్యోతి, 122 డివిజన్ ప్రెసిడెంట్ నాగమణి, 123 డివిజన్ ప్రెసిడెంట్ విమల, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సుప్రజ, మహిళా నాయకురాళ్లు సౌందర్య, లావణ్య, లక్ష్మమ్మ, పుట్టం దేవి, వల్లి రమణ, నాగ లక్ష్మీ, లక్ష్మీ, మణెమ్మ, సురేఖ, సరితా, జాబీన్, యస్మిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా కాళోజి 111వ జయంతి వేడుకలు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





కాళోజి నారాయణ 111వ జయంతి పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ చిన్న మండవ లో తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా తెలంగాణ తొలి తరం పోరాట యోధులు కాళోజి చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం జెట్టి రాంబాబు పూలదండ వేసి ఘనంగా వేడుకలు ప్రారంభించారు. అనంతరం పాఠశాల భాష ఉపాధ్యాయురాలు సునీల రాణి ఆధ్వర్యంలో బుర్రకథ , తెలుగు పద్యాలు ,సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, ఫోక్స్ సాంగ్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అజాద్ ఖాన్ ( గణితం), సునీల రాణి(తెలుగు) ఉపాధ్యాయులు ,విద్యార్థులు శాలు తో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లారావు, నాగేశ్వరరావు, పూర్ణచందర్రావు, మంజుల , ఉషా మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు నివాళులు

### కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఎండి ఖాలిద్ పాషా



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ నందు కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. ఖాలిద్ పాషా కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన రాష్ట్రాం తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుక కాలోజీ అని ఆయన అన్నారు. పీడిత ,తాడిత, ప్రజల బాధలను ఆవేదనను, గోసను అచ్చమైన తెలంగాణ మాండలికంలో తెలిపిన మహాకవి కాలోజీ అని అన్నారు అన్నారు. మానవ హక్కుల పోరాటం కోసం నా గొడవ అనే కవిత సంపుటిని రచించి నాటి తెలంగాణలో రాజహంస ఏ విధంగా ఉన్నదో తెలిపిన మహెూన్నత మూర్తి కాళోజీ అని అన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమ పోరాటంలో ఆయన కలం రగులుతున్న అగ్ని గోళం లా మారిందని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ సమాజం గర్వించేలా ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు వినోద్ కుమార్ పాల్గొన్నారు

## కుంగ్ ఫూ పోటీలలో చిన్నారుల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్లో ఆదివారం నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, పలు బహుమతులు గెలుచుకున్నారని మాస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు. సోమవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. ఈసందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, ముందుగా పోటీలో మంచి ప్రతిభ కనబరిచి, గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా క్రీడల్లో రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మాస్టర్ జెట్టి కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీల్లో ప్రథమ స్థానంలో అద్విక్, ద్వితీయ స్థానంలో పెండ్యాల శ్రీకృతి, శాన్విత్, తృతీయ స్థానంలో విష్ణువర్ధన్, యశ్వంత్ వర్మ లు గెలుపొందారని తెలిపారు.

## ప్రజా కవి కాళోజి సేవలు చిరస్మరణీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి, ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన ప్రజాకవి కాళోజి నారాయణరావు ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయ మని పట్టణంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ఇంచార్జ్ ప్రిన్సిపల్ పెద్దన్న తెలిపారు. తెలంగాణ భాషా దినోత్సవం అయినా కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ముందుగా పాఠశాలలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కాళోజీ గురించి విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, తెలంగాణ భాష గొప్పతనం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఔన్న త్యం తెలిపేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ , జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పూరెళ్ల నితీష్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి జన సమితి జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ సిసి రాకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బచ్చలి ప్రవీణ్ కుమార్, పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా, ఫైర్, మైదానం, గ్రిల్స్ వివిధ ఏ ఇతర ఎలాంటి అనుమతులు, సదుపాయాలు లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక భవనంలో క్రింద షాపుల పైన పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అదే పాఠశాలలోనే విద్యార్థులకు టై, బెల్ట్, బుక్స్, యూనిఫామ్ వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ, పాఠశాలను సూపర్ మార్కెట్ లాగా తయారు చేసి, విద్యను వ్యాపారం చేస్తూ, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తూ, అధిక ఫీజులు వసూ లు చేస్తున్నార న్నారు. విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై తక్షణమే విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకొని, సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
10-09-2025



# మంటల్లో నేపాల్..



మొదటి పేజీ తరువాయి)..

కాగా రాజీనామా చేసిన కెపి శర్మ ఓలీ దుబాయిలో తలదాచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో ఆయన ఎక్కడికీ వెళ్లరని, ఖాట్మండూలోనే ఉంటారని ఆయన వర్గాలు వెల్లడించడం విశేషం.

### వీధుల్లో ఆర్థికమంత్రిని తన్ని..

పలు చోట్ల నిరసనకారులు అమానవీయంగా ప్రవర్తించారు. మంత్రులను వీధుల్లో వెంబడించి మరీ దాడులకు తెగబడ్డారు. ఖాట్మండూ వీధుల్లో కనిపించిన ఆర్థిక మంత్రి విష్ణు ప్రసాద్ పౌడ్యాల్ ఉరికించి మరీ కొట్టారు. ఓ నిరసనకారుడు ఎగిరి తన్నడంతో ఆయన కిందపడ్డారు. అయినప్పటికీ ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు పెడుతూ ఓ గొడపై పట్టుతప్పి పడిపోయాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ దృశ్యాలు చూపరులను ఆవేదనకు గురిచేశాయి. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హెూం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖాట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్, లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాలలోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖాట్మండూలోని బుదానీలకంఠలో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. ఆయనతో పాటు ఆయన భార్యపై దాడి చేసి చితకబాదారు. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రముఖులకు ఒకే చోట సైన్యం ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నట్లు సమాచారం. మరోవైపు మాజీ ప్రధానమంత్రి జాలానాథ్ కనాల్ భార్య రబీ లక్ష్మీ చిత్రకార్‌పై దాడి చేసిన నిరసనకారులు ఆమెకు నిప్పంటించారు. తీవ్ర గాయాలు కావడంతో ఆమె మరణించారు. ఆస్పత్రికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. అధ్యక్షుడు పౌడ్యాల్ ఆస్తులను కూడా నిరసనకారులు లక్ష్యంగా ఎంచుకుని ధ్వంసం చేశారు.

### ఖాట్మండూ విమానాశ్రయంలో సేవలు నిలిపివేత..

సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ఆయన రాజీనామాను అధ్యక్షుడు ఆమోదించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన, రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటున్నట్లు ఆయన తెలిపారు. భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఢ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలీ రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు ఇంటికి నిప్పు పెట్టారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది.

### నిరసనలు మాని చర్చలకు రండి : సైన్యం

ప్రధాని, అధ్యక్షుడు రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలీ నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరసలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హెూం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

# చందనాపూర్ విద్యార్థులందరూ సురక్షితం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత మంగళవారం ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వైద్య సేవలు అందించి మంగళవారం వారిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి, పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉన్నారని తెలిపారు.

# వరదల్లో యువతిని రక్షించిన కానిస్టేబుల్

ఇటీవల కురిసిన వర్షాలకు వరదల్లో చిక్కుకున్న ఓ యువతిని రక్షించిన సిఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్‌ను మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల చైర్ పర్సన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రశంసించారు. ఈ నెల నాల్గవ తేదీ కురిసిన భారీ వర్షాల కారణంగా బంజారాహిల్స్ రహదారులు వరద నీటితో మునిగిపోయాయి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాలో ఎంబిఏ చదువుకుంటున్న 22ఏళ్ల యువతి నైనిక రామాంతపూర్‌లో తమ కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వచ్చి బంజారాహిల్స్ వద్ద వరదల్లో చిక్కుపోయింది. ఫోన్ పనిచేయకపోవడంతో తల్లిదండ్రులను సంప్రదించలేని స్థితిలో నైనిక భయాందోళనకు గురయింది. ఈ విషయాన్ని హెఆర్‌సి చైర్ పర్సన్ భద్రతా బృందంలో పైలట్, ఎస్కార్ట్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గమనించారు. వరదల్లో చిక్కుకున్న నైనికను రక్షించి వనస్థలిపురంలో ఉన్న తన కుటుంబ సభ్యుల వద్దకు స్వయంగా చేర్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర హెచ్ ఆర్‌సీ చైర్ పర్సన్ జస్టిస్ షమీమ్ అక్తర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్‌ను సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ సేవ, విధినిర్వహణకు మించి చూపించిన మానవత్వం కర్తవ్య నిబద్ధతకు ప్రతీకగా కోనియాడారు. హెడ్ కానిస్టేబుల్ చూపిన నిస్వార్థ సేవ ఒక భాధలో ఉన్న వ్యక్తి సురక్షితత్వం, గౌరవాన్ని కాపాడటమే కాకుండా, పోలీసింగ్, మానవ హక్కుల పరిరక్షణలో స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చైర్ పర్సన్ పేర్కొన్నారు.

# ప్రజా ఉద్యమాల ప్రతిధ్వని.. కాళోజి

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా సమాజానిది అని చాటిన మహనీయుడు కాళోజి నారాయణ రావు అన్నారు.. ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ శ్రేణులు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష. మన భాష. మనయాస ను తన కలం ద్వారా ప్రజలకు చైతన్యాన్ని నింపిన మహనీయుడు. కాళోజి అన్నారు. నిజాం నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కాళోజి నారాయణ రావు అని కొనియాడారు. వారి యొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చెప్పాల్సిన భాద్యత మనందరిమీద ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్. మండల నాయకులు తునికి సాయిలు. గోపగాని శ్రీనివాస్. నల్లబెల్లి వెంకటేష్. వీరునాయక్. తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యుల సంఘటిత దీక్షకు చలో హైదరాబాద్

### స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ,జిల్లా వైశ్య సంఘం ఉపాధ్యక్షులు



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదిక న వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి గాంధీ విగ్రహం వద్ద. మద్దిరాల. నూతనకల్లు. తుంగతుర్తి. మండలాల వైశ్య సంఘం నాయకులతో కలిసి వాహనాల్లో హైదారాబాద్ లో కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే దీక్ష జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఈగ నాగన్న. మహంకాళి వెంకటేశ్వర్లు. రాజలింగం.. ఈగ లక్ష్మయ్య. బండారు దయాకర్. కేదారి. బ్రమ్మ దేవర బిక్షం. బ్రమాదేవర శ్రీను. గుమ్మడివెల్లి సోమయ్య.. ఓరుగంటి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజాకవి కాళోజి 111వ జయంతి ఉత్సవాలు, తెలంగాణ తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై, ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా కవి కాళోజి నారాయణరావు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా అది ఆదర్శమని తెలిపారు. తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి, ప్రజలను చైతన్య పరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజా కవి కాళోజీ అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ తో గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మేనేజర్ టి రాజేశ్వరి, రెవెన్యూ అధికారి పీ కృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం తిరుపతమ్మ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లు ఎం మనోజ్ కుమార్, భుక్య రాజ్ కుమార్, ఏ సాయి నిఖిల్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, ఎస్ పూర్ణచందర్, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉట్నూరులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం..

### 50 సీసీటీవీ కెమెరాలతో నిఘా..

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో నేరాల నియంత్రణ, నేరస్తులపై పట్టు సాధించేందుకు ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా, ఉట్నూరు ఏఎస్పీ కాజల్ సింగ్ ఆయనతో ఉన్నారు. జిల్లాలోని ఉట్నూరు, ఇంద్రవెల్లి మండలాల్లో కలిపి 50 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వాటిలో ఉట్నూరులో 37, ఇంద్రవెల్లిలో 13 కెమెరాలు ముఖ్య కూడళ్ల వద్ద అమర్చినట్లు వివరించారు. ఈ కెమెరాలు రాత్రి-పగలు తేడా లేకుండా స్పష్టమైన దృశ్యాలను రికార్డు చేస్తాయని, 30 రోజుల బ్యాకప్ సదుపాయం కలిగి ఉన్నాయని చెప్పారు. "ఒక కెమెరా 100 మంది పోలీసుల విధులు నిర్వర్తించేంత శక్తివంతంగా ఉంటుంది. వీటి ద్వారా దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలను తక్షణమే గుర్తించి కేసుల చేధనకు ఉపయోగపడతాయి" అని ఎస్పీ పేర్కొన్నారు. కెమెరాల ఏర్పాటు లో సహకరించిన ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు సీఐ మడవి ప్రసాద్, నార్నూర్ సీఐ పి.ప్రభాకర్, ఎస్సైలు కె.ప్రవీణ్, అఖిల్, మనోహర్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నూతన జిఎం కు ఘన సన్మానం..


**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**



ఏరియా నూతన జిఎం గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ ను సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ఏరియాకు నూతన వైభవం తేవాలని, ఆర్కెపి ఓసిపి ని, కేకే 6, శ్రావణపల్లి ఓసిపిలను త్వరితగతిన వచ్చేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఏరియా ఉత్పత్తి పెంచేలా కేకే ఓసిపి బొగ్గు ఉత్పత్తి పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏరియా కార్మికుల భయాందోళన పోగొట్టి, ఏరియాకు పూర్వం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యాయుడు జే శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి అశోక్ కుమార్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జాగృతి భువన్, బోనాల శ్రీనివాస్, థామస్ లు పాల్గొన్నారు.

# హనుమాజీపేట్ పీహెచ్‌సీని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) మంగళవారం జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ విద్య ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఉత్తమ వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యుడు ఇమ్రాన్, హెల్త్ సూపర్వైజర్ పాపా, ఎంఎల్‌హెచ్పి తిరుమలేష్, ఇతర ఆరోగ్య సిబ్బంది ఆమెతో ఉన్నారు.

# అంతర పంటల సాగుతో అధిక లాభాలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**

రైతులు మామిడి తోటల్లో అంతర పంటల సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చునని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మంగళవారం మండలంలోని మామిడిగట్టు గ్రామానికి చెందిన రైతులకు మామిడి తోటల్లో అంతర పంటల సాగు ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 650 ఎకరాల సాగు విస్తీర్ణం కలిగిన మామిడిగట్టు గ్రామంలో దాదాపు 550 ఎకరాల మామిడి తోటలు గత 20, 30 సంవత్సరాలుగా సాగు చేస్తూ, మామిడిగట్టు నామధ్యేయాన్ని సార్ధకం చేసుకున్న గ్రామంగా గుర్తింపు ఉందని తెలిపారు. గత 4,5 సంవత్సరాలుగా మామిడిలో సరైన దిగుబడులు రాక రైతులు నష్టపోతున్న సందర్భంలో మామిడి తోటలను పూర్తిగా తీసివేయకుండా మామిడి తోటల మధ్యలో అంతర పంటలుగా పత్తి, పప్పు ధాన్యాలు, వరి వంటి పంటలు సాగు చేయడంతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని సూచించారు. ముఖ్యంగా పప్పు ధాన్యాలు సాగు చేయడంతో నత్రజని స్థిరీకరణ జరిగి, భూమి పాటు పెరిగి, మామిడి తోటలు సైతం మంచి కాపుని స్తాయని వివరించారు. రైతులు పప్పు ధాన్యాల సాగు వైపు మొగ్గ చూపాలని తెలిపారు. పప్పు ధాన్యాల మద్దతు ధరతో పాటు పత్తికి సైతం క్వింటాలకి 8 వేల రూపాయల మద్దతు ధర ఉన్నందని, ఒక ఎకరానికి 6 నుంచి 8 క్వింటాల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని, దీంతో అదన పు ఆదాయాన్ని పొందవచ్చునని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తోటలను పూర్తిగా తొలగించరవద్దని, అంతర పంటలుగా వివిధ రకాల పప్పు ధాన్యపు పంటలతో పాటు వాణిజ్య పంటలైన పత్తి, ఆహార ధాన్యపు పంటగా వరి సాగుచేస్తూ, అధిక దిగుబడల వైపు రైతులు మొగ్గ చూపాలని తెలిపారు.

# అల్లు అరవింద్‌కు షాక్ ఇచ్చిన జిహెచ్ఎంసి

హైదరాబాద్: ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కు జిహెచ్ఎంసి షాక్ ఇచ్చింది. ఆయనకు జిహెచ్ఎంసి సిబ్బంది షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అల్లు కుటుంబం.. జూబ్లీహిల్స్‌లో 'అల్లు బిజినెస్ పార్క్'ని నిర్మించిన విషయం తెలిసిందే. అయితే ఈ భవనానికి జిహెచ్ఎంసి నాలుగు అంతస్తుల వరకే అనుమతి ఇచ్చింది. కానీ, అదనంగా పెంట్ హౌస్‌ను కూడా నిర్మించారు. దీంతో జిహెచ్ఎంసి చర్యలకు దిగింది. ఆ భవనంపై అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయరాదో చెప్పాలని షోకాజ్ నోటీసులు జారీ చేసింది. రెండేళ్ల క్రితం నిర్మితమైన 'అల్లు బిజినెస్ పార్క్'లో గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-09-2025



# సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయం

**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేసీఆర్‌కు షాక్ ఇచ్చిన కవిత**

**తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని కవిత విజ్ఞప్తి**

**తెలంగాణ జాగృతి కార్యాలయంలో కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం**



హైదరాబాద్ : సామాజిక తెలంగాణ సాధనే తమ ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈ ప్రక్రియలో కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం గొంగళి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తాము కూడా సామాజిక తెలంగాణ కోసం ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ వింగ్, రైట్ వింగ్ నాయకులు, మేధావులను కలుస్తామన్నారు. సమాజంలో అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుని తెలంగాణ సమాజాన్ని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. మూడోసారి గెలిస్తే కేసీఆర్ సామాజిక తెలంగాణ చేసే వారని కవిత అన్నారు. ఆయన అజెండాను జాగృతి ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేసీఆర్‌కు కవిత షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ మద్దతివ్వని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి కవిత మద్దతు పలికారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పార్టీలకు అతీతంగా తెలంగాణ బిడ్డగా భావించాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ఎంతో అవగాహన ఉన్న ఆయన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే ఆ పదవికే వన్నె తెస్తార న్నారు. ఎన్నికల కమిషనర్‌గా టీఎన్ శేషన్ గతంలో ఆ పదవి కి ఎలా వన్నె తెచ్చారో జస్టిస్ సుదర్శన్ రెడ్డి కూడా ఆ విధంగా పదవికి వన్నె తెస్తారని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

రేవంత్ అవినీతిని ప్రశ్నిస్తాం : కాళేశ్వరం కూలిందన్న రేవంత్ రెడ్డి అదే ప్రాజెక్ట్‌లోని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా తెస్తున్నారని కవిత ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌లో రేవంత్ రెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తే రూ.1,500 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయని గుర్తు చేశారు. కానీ మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తామంటూ రూ.7,500 కోట్లు ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. మెఘా కృష్ణారెడ్డి మరిన్ని మేడలు కట్టేందుకు రేవంత్ సహకరిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్ట్ విలువ రూ. 7,500 కోట్లకు ఎందుకు చేరిందో చెప్పే వరకు ప్రశ్నిస్తామన్నారు.

**ప్రజల్లో స్ఫూర్తి నింపిన కాళోజీ, చాకలి ఐలమ్మ**

కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కవిత నివాళులు అర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగాను ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలను కదలించిన కవి కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా తెలంగాణది అని ఆయన మనలో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. కవికి మరణం ఉండదనీ, కాళోజీ అనుసరించిన విలువలు, కవిత్వం ఇప్పటికీ ఆయనను గుర్తు చేసుకునేలా చేస్తున్నాయన్నారు. ఒక మహిళ అనుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అలాంటి వీరత్వం తెలంగాణ రక్తంలోనే ఉందనీ,.చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు కదలాలని సూచించారు.

## పోచారంపై బురదజల్లే వారు ఎంతటివారైనా ఊరుకోం...

**భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మొగులుగొండ.**



**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలో అసైన్డ్ భూములు కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసిన మాట వాస్తవమేనని, కానీ కేవలం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులే కబ్జా చేశారని బద్నాం చేయడం సరికాదని భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగులుగొండ విమర్శించారు. బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలో అయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా భైరాపూర్ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామంలో అసైన్డ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం అభినందనీయం, కానీ ఒక పత్రికలో పోచారం అనుచరులే కబ్జాకు పాల్పడ్డారని వ్రాయడం అవాస్తవమని దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఆ పత్రిక విలేకరి మరోమారు పోచారంపై గానీ, అయన అనుచరులపై గానీ, పిచ్చి పిచ్చిగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోచారం ఎలాంటి వారో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజలకు తెలుసని, అయనను ఏమీ చేయలేక ఇలాంటి దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు సృష్టిస్తుంటే, దానికి కొంతమంది విలేకరులు జై కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్త వ్రాసిన విలేకరిని తాము నిలదీయగా తనకు భైరాపూర్ గ్రామానికే చెందిన గుమ్మ లక్ష్మన్ చెబితే రాశానని అనడంతో తప్పుడు వార్త రాసిన ఆ విలేకరి విజ్ఞతకే వదిలేశామని అన్నారు. అసైన్డ్ భూముల కబ్జా విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ భైరాపూర్ గ్రామానికి విచ్చేసి అసైన్డ్ భూములపై బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్, టి. నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాంబాబు, జాదవ్ పండరి పటేల్, పందుల లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఘనపురం లక్ష్మణ్, తనబుద్ధి సంజీవ్, డోన్ గాం భూమయ్య, శ్రీరామ్ అనసూయ, కే.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మండల ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా మందుల భాస్కర్

**సహాయ కార్యదర్శిగా దర్జీ సంతోష్**

**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మందుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా దర్జీ సంతోష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ నియామకపత్రాలు అందజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్, సంతోష్ మాట్లాడుతూ “సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. నాపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు” అన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి విజయ్‌పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్, మండల అధ్యక్షుడు షేక్ ఖయ్యూమ్, మాజీ ప్రధాన కార్యదర్శి టీ.మారుతి, మండల సలహాదారు అన్సర్ గోరీ, ఎల్.ఎఫ్.ఎల్ హెడ్‌మాస్టర్ టి.సంగమేశ్వర్, జిటియు జిల్లా కార్యదర్శి పటేల్ హనుమంతరావు, శాఖ దిశానిర్దేశకులు జి.సంతోష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 13వ వార్డులో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసా రం , అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గారి సూచనల మేరకు 13 వ వార్డ్ లో పాషా భాయ్ ఇంటి ముందర వర్షం పడితే నీళ్ళు నిలిచి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నరు అని తెలుసుకొని పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రుష్టి కి బాలరాజు అన్న దృష్టికి సమస్యను తీసుకొని పోయి వాళ్ల ఆదేశానుసారం 13 వ వార్డ్ యువ నాయకులు మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో సి సి రోడ్డు కు భూమిపూజచేయడంజరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, అలి భాయ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాలే ఖ్, మాజీ ఏ ఎం సి గురువినయ్ కుమార్ స్వామి, మాజీ ఎం పి పి ఏజజ్, బాబా, వహాబ్, నార్ల నందు, నార్ల ఉదయ్, దాసరి శ్రీను, మోఇన్, హకీమ్, రఫీ, సయ్యద్ ఇలియాస్ అలీ, పాషా, తదితరులు, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎలక్షన్ మీటింగ్లో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు రైమత్ నగర్ మీటింగ్లోమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , వివేక్ వెంకటస్వామి ల తో కలిసి జూబ్లీహిల్స్ ఎలక్షన్ షేక్పేట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా..?: కెటిఆర్



తనపై పెట్టిన ఫార్ములా–ఈ కేసు ఒక లొట్టపీసు కేసు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా– ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా–ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు రుద్రాంగి ఉదయశ్రీ గంగాధర్ గుప్తా వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం, చేపట్టి అందంగా ముస్తాబు చేశారు. ధూప,దీప, నైవేద్యాలు, సమర్పించి, హారతులు, ఇచ్చారు. మహిళలచే సామూహికంగా లలిత, విష్ణు, సహస్రనామ పారాయణం చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. సాయంత్రం పల్లకి సేవ, రాత్రికి భజన నిర్వహించి, అల్పాహారం ఏర్పాటు చేశారు. అన్నప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. విశ్వపాలని జగన్మాత ఆశీస్సులు వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు కాలనీవాసులు, మహిళలు, అమ్మవారి భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ నూతన కమిటీ నీ మంగళవారం నాడు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఆలయ నూతన అధ్యక్షుడు పద్మ నరేష్, గౌరవ అధ్యక్షుడు చిదుర శివకుమార్, ఉపాధ్యక్షులుగా బు డాల సాయిలు, సెక్రటరీగా దాసరి బాలకృష్ణ, వైస్ సెక్రెటరీ రాగిరి శ్రావణ్ కుమార్, కోశాధికారిగా పత్తి మహేందర్, సహాయ కోశాధికారిగా డబ్బేధర్ నవీన్ కార్యవర్గసభ్యులుగాఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు పత్తి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు కోటైముల గంగాధర్, రాజా, మాజీ అధ్యక్షులు ఉప్పరి లింగం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

## ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. గంగాధర్ కాలోజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగానివాళులు అర్పించారు. కాళోజి తెలంగాణ యాస మండలి కాలకు ప్రాధాన్యత ఇచ్చారని, స్వతంత్ర సమరయోధుడుగా, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడారని ఆయన గుర్తు చేశారు. నా గొడవ కావ్యం ద్వారా ఆయన తెలంగాణ కు అన్యాయం చేసే వారిపై పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## హాజీపూర్‌లో ఘనంగా తెలంగాణ భాషదినోత్సవం




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాలోజీ నారాయణరావుకునివాళులర్పించారు. భాషను ప్రేమించడం అంటే స్వదేశాన్ని ప్రేమించడ మేనని, కాళోజి తన కవిత్వాన్ని ప్రజాస్వామ్యం కోసంఉపయోగించారనికొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ విట్టల్ సలావత్, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999